ఆకాశ మడ్డమా అవ్వలయు నడ్డమా

ఆకాశ మడ్డమా అవ్వలయు నడ్డమా శ్రీకాంతుభజియించు సేవకులకు ||పల్లవి||

పాతాళ మడ్డమా బలిమథను దాసులకు భూతలం బడ్డమా పుణ్యులకును

సేతు కైలాసములు చిరభూము లిన్నియును పైత్రోవలట పరమ భాగవతులకును ||ఆకా||

అమరావతమడ్డమా హరిదాసులకు మహా- తిమిరంబు లడ్డమా దివ్యులకును

కమలాసనుని లోకం బదియు నడ్డమా విమలాత్ములై వెలుగు విష్ణుదాసులకు ||ఆకా||

పరమపద మడ్డమా బ్రహ్మాండ ధరుడైన- ధర వేంకటేశ్వరుని దాసులకును

యిరవైన లోకముల నిన్నిటా భోగించి వరుసలను విహరించు వరవైష్ణవులకు ||ఆకా||

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla